ఉద్యమకారులకు 250గజాల స్థలం ఇవ్వాలి

మంత్రి జూపల్లికి వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

నాగర్‌కర్నూల్ నమస్తే తెలంగాణ, మే 31 : తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమకారులకు 250గజాల స్థలం ఇప్పించాలని ఎక్సైజ్, పర్యాటకశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుకు తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమకారుల సంఘం రాష్ట్ర వ్యవస్థాపకుడు పిడమర్తి రవి, రాష్ట్ర కన్వీనర్ ఓయూ జేఏసీ రహీం తదితరులు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. శుక్రవారం హైదరాబాద్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో మంత్రి జూపల్లిని కలిసి వినతిపత్రం అందజేశామని వారు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో ఎన్నో కష్టాలు పడిన ఉద్యమకారులకు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే 250గజాల ఇంటి స్థలాన్ని ఇస్తామని హామీ ఇచ్చారని ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చే విధంగా మంత్రి జూపల్లి కృషి చేయాలని కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో చంద్రశేఖర్ ఉన్నారు.

పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలి

- జిల్లా సెక్టోరియల్ అధికారి మురళీధర్‌రెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న మురళీధర్‌రెడ్డి

నాగర్‌కర్నూల్ నమస్తే తెలంగాణ, మే 31: మండలంలోని వివిధ గ్రామాల్లోని అమ్మ ఆదర్శ పాఠశాలల్లో మౌలిక వసతులను కల్పించాలని జిల్లా విద్యాశాఖ సెక్టోరియల్ అధికారి మురళీధర్‌రెడ్డి పేర్కొన్నారు. కోడేరులోని మండల పరిషత్ కార్యాలయంలో వివిధ గ్రామాల పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో శుక్రవారం సమావేశం నిర్వహించగా ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పాఠశాలలు ప్రారంభమయ్యే నాటికి ప్రభుత్వం ఒక్కో పాఠశాలకు కేటాయించిన రూ.25వేల డబ్బులతో ప్రణాళికలు తయారు చేసుకొని అవసరమైన పనులను తక్షణమే పూర్తి చేయించుకోవాలన్నారు. బడి బాట, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు కృషి చేయాలన్నారు. జూన్ 1న గ్రామ స్థాయి కమిటీని బడిబాట నిబంధనల ప్రకారం ఏర్పాటు చేసుకొని విద్యార్థుల సంఖ్యను పెంచాలని పేర్కొన్నారు. జూన్ 3 నుంచి 19వ తేదీ వరకు బడిబాట కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. అన్ని పాఠశాలల కాంప్లెక్స్ సీఆర్‌పీలు, ఐఆర్‌పీలు ఎంఐఎస్ కోఆర్డినేటర్లు కంప్యూటర్ ఆపరేటర్ బడిబాటలో పాల్గొనాలని సూచించారు. సమావేశంలో నోడల్ అధికారి నిర్మల, ఎంపీడీవో శ్రీనివాసులు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు భాస్కర్‌శర్మ, కృష్ణయ్య, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

'ఆశ వర్కర్లకు పరీక్ష పెట్టే విధానాన్ని రద్దుచేయాలి'

పరిపాలనాధికారికి వినతిపత్రం అందజేస్తున్న ఆశవర్కర్లు

నాగర్‌కర్నూల్, మే 31: ఆశ వర్కర్లకు పరీక్ష పెట్టే విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో ఆశ వర్కర్లు శుక్రవారం కలెక్టరేట్ కార్యాలయంలో ఏవోకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సమాయ కార్యదర్శి పర్వతాలు మాట్లాడుతూ తెలంగాణలో ఆశ వర్కర్లు గత 20 సంవత్సరాలుగా పనిచేస్తున్నారని, ప్రారంభం నుంచి ఇప్పటి వరకు అనేక రకాల ట్రైనింగ్‌లు పొందారని, అందులో భాగంగా రిజిస్టర్స్ రాయడం, సర్వేలు చేయడం, ఆన్‌లైన్‌చేయడం, బీపీ, షుగర్ థైరాయిడ్ తదితర అన్నిరకాల జబ్బులను గుర్తిస్తున్నారని పేర్కొన్నారు. వీటితోపాటు గర్భిణులు, బాలింతలకు, చిన్న పిల్లలకు ఆరోగ్యసేవలు అందిస్తూ ఆశ వర్కర్లు కీలకపాత్ర పోషించారని గుర్తు చేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న పరీక్షా విధానాన్ని రద్దు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు రామయ్య, జిల్లా కోశాధికారి అశోక్, ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షురాలు శ్రీదేవి, సువర్ణ, పార్వతమ్మ, గౌరమ్మ, నిర్మల, జ్యోతి, వకులాదేవి, మాణిక్యమ్మ, పద్మ, బంగారమ్మ తదితరులు పాల్గొన్నారు.

అధికారులపై చర్యలు తీసుకోవాలి

కొండ్రావుపల్లిలో కూలీలతో మాట్లాడుతున్న నర్సింహ

నాగర్‌కర్నూల్ నమస్తే తెలంగాణ, మే 31: జిల్లాలో ఉపాధి హామీ పనులు జరిగే ప్రదేశంలో కూలీలకు కనీస వసతులు కల్పించని అధికారులపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ వ్యవసాయ కార్మికసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నర్సింహ డిమాండ్ చేశారు. మండలంలోని కొండ్రావుపల్లిలో శుక్రవారం ఉపాధిహామీ పనులు చేస్తున్న కూలీల వద్దకు వెళ్లి వారి సమస్యల ను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా మాట్లాడుతూ అధికారులు ఉపాధి కూలీలకు పని ప్రదేశంలో కనీస సౌకర్యాలైన తాగునీరు, నీడకోసం టెంట్లు, మెడికల్ కిట్లు ఏర్పాటు చేయాలని స్పష్టమైన ఆదేశాలు ఉన్నప్పటికీ కిందిస్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు ఆదేశాలు పట్టించుకోకుండా కూలీలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. ఎండల తీవ్రత అధికంగా ఉన్నా ప్రస్తుత తరుణంలో తాగునీరు అందక కూలీలు దాహర్తిని తీర్చుకోవడానికి బోరుబావులను ఆశ్రయిస్తున్నారన్నారు. చాలా మండలాల్లో ప్లే స్లిప్పులు ఇవ్వడం లేదని, కొలతలు సకాలంలో చేయడం లేదని ఆరోపించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కూలీలకు కనీస వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు.

మాదిగలకు అన్యాయం చేయొద్దు

కొల్లాపూర్ రూరల్, మే 31 : మండలంలోని కుడికిళ్లలో మాదిగలకు ఇండ్ల స్థలాలకు ఉపయోగపడే బాపనయ్య మడికట్టు భూమిని మాదిగలకు చెందకుండా కొంత మంది అన్యాయం చేస్తున్నారని మాదిగలు వాపోయారు. శుక్రవారం తాసీల్దార్‌ను కలిసి తమ గోడును వెలబోసుకున్నారు. బాపనయ్య మడికట్టు భూమిని ఇండ్ల స్థలాల కోసం కొనుగోలు చేస్తామన్నారు. మాదిగలకు అందుబాటులో ఉండే భూమిని మాదిగలకు దక్కే విధంగా చూడాలని మాదిగలు కోరుతున్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
WANTED
★త్రివేణి హోంకేర్, హైదరాబాద్ సందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-327724-All
To Book your Classified 4 lines Advt
Rs. 200/- Only (B/W)
Additional Line 50/- Only
For Advertisement Enquiry Please Contact...
9182777641
9182777654
9182777794
ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న, లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించాలి

- జిల్లా వ్యవసాయాధికారి చంద్రశేఖర్

నాగర్‌కర్నూల్ : సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా వ్యవసాయాధికారి చంద్రశేఖర్

వెల్దండ : చొక్కన్నపల్లిలో రైతులకు అవగాహన కల్పిస్తున్న ఏఈవో సురేశ్‌గౌడ్

నాగర్‌కర్నూల్, మే 31 : డీలర్లు రైతులకు ఎరువులు కానీ, విత్తనాలు కానీ నాణ్యమైనవి విక్రయించాలని జిల్లా వ్యవసాయాధికారి చంద్రశేఖర్ సూచించారు. శుక్రవారం పాలెం ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానంలో విత్తన, ఎరువుల డీలర్లకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. డీలర్లు తమకు వచ్చిన విత్తన, ఎరువులు ఎప్పటికప్పుడు రిజిస్టర్లు, పీఎస్ మేషీన్‌లో అప్‌డేట్ చేయాలన్నారు. లైసెన్స్ పత్రం షాపులో అందరికీ కనబడేటట్లు ప్రదర్శించాలని, స్టాక్‌బోర్డులో షాపులో ఉన్న విత్తనాలు ఎరువుల ధరల వివరాలు నవీకరించాలన్నారు. సీల్డ్ ప్యాకెట్ల విత్తనాలు, ఎరువులు మాత్రమే విక్రయించాలని, షాపులో ఉన్న స్టాక్స్ రిజిస్టర్ లేదా ఐవోఎస్‌లో ఉన్న స్టాక్స్‌తో సరితూగాలని పేర్కొన్నారు. విత్తనాలు, ఎరువులు ఎంఆర్‌పీ ధరలకే విక్రయించాలన్నారు. మార్క్‌ఫెడ్‌లో 13వేల మెట్రిక్ టన్నుల యూరియా ఉన్నందున సొసైటీలు, అగ్రో రైతు సేవా కేంద్రాల్లో వర్షాలు రాకముందే యూరియా తెప్పించుకోవాలని సూచించారు. ఏడీఏలు, ఏవోలు వారి పరిధిలోని విత్తన, ఎరువుల దుకాణాలను సందర్శించాలని చెప్పారు. జిల్లాలో 5.4 లక్షల ప్యాకెట్ల పత్తి, 35 వేల క్వింటాళ్ల వరి, 11వేల క్వింటాళ్ల మొక్కజొన్న, 4వేల క్వింటాళ్ల కంది విత్తనాలు సిద్ధంగా ఉన్నాయన్నారు. జిల్లాలో 17వేల టన్నుల యూరియా, 2వేల టన్నుల డీఏపీ, 5,714 టన్నుల కాంప్లెక్స్ ఎరువులు, 227 టన్నుల పొటాష్, 661 టన్నుల సూపర్ ఎరువులు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. జిల్లాలో ప్రస్తుతం ఉన్న ఎరువులు ఆగస్టు 2024 వరకు సరిపోతాయన్నారు. జిల్లాలో ఎక్కువ వర్షాలు పడినా, తగినన్నీ విత్తనాలు, ఎరువులు నిల్వ ఉన్నందున, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా వ్యవసాయాధికారి చంద్రశేఖర్ తెలియజెప్పారు.

ఉప్పునుంతల : మామిళ్లపల్లిలో రైతులకు అవగాహన కల్పిస్తున్న ఏఈవో

వెల్దండలో..

వెల్దండ, మే 31 : ఎరువులు, విత్తనాలను కొనుగోలు చేసేటప్పుడు రైతులు తగిన జాగ్రత్తలు పాటించాలని వెల్దండ వ్యవసాయ విస్తరణ అధికారి సురేశ్‌గౌడ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంతో పాటు చొక్కన్నపల్లి, పెద్దాపూర్ గ్రామాల్లో రైతువేదికలు, ప్రధాన కూడల్లో విత్తనాల కొనుగోలుపై రైతులకు అవగాహన కల్పించారు. విత్తన ప్యాకెట్‌పై తయారైన తేదీ, కాలం ముగిసే తేదీని తప్పకుండా గమనించాలని సూచించారు. కొనుగోలు బిల్ ను తప్పసరి తీసుకోవాలన్నారు. జనుము, జీలుగు, పిల్లి పెసర ఎరువుల వాడకం గురించి వివరిస్తూ 60 శాతం సబ్సిడీతో అందిస్తున్న ట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏఈవో గణేశ్ రైతులు శశీధర్‌రెడ్డి, తాండ్ర జంగయ్య ఉన్నారు.

చారకొండలో..

చారకొండ, మే 31: రైతులు పత్తి విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు తగిన జాగ్రత్తలు పాటించాలని ఏఈవో వంశీ అన్నారు. శుక్రవారం మండలంలోని సిరుసనగండ్ల, రామచంద్రాపూరం గ్రామాల్లో రైతులతో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం నుంచి లైసెన్స్ పొందిన దుకాణాల నుంచే విత్తనాలు కొనుగోలు చేయాలని, లూజు విత్తనాలు కొనుగోలు చేయకూడదని చెప్పారు. విత్తనాలు కొనుగోలు చేసినప్పుడు తప్పకుండా బిల్లు తీసుకోవాలని సూచించారు. విత్తనాల కొనుగోలుపై రైతులకు పలు సలహాలు, సూచనలు చేశారు. కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

ఉప్పునుంతలలో..

ఉప్పునుంతల, మే 31: వానకాలం ప్రారంభమైన నేపథ్యంలో విత్తనాల కొనుగోలులో రైతులు అప్రమత్తంగా ఉండాలని ఏఈవోలు మంజుల, వినోద్‌కుమార్, రవి, సువర్ణ సూచించారు. శుక్రవారం మండలంలోని వెల్టూర్, మామిళ్లపల్లి, మర్రిపల్లి, పెనిమిళ్ల గ్రామాల్లో రైతులతో సమావేశమై విత్తనాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పత్తి, మొక్కజొన్న విత్తనాలను కొనేటప్పుడు రైతులు జాగ్రత్తలు పాటించాలన్నారు. దుకాణదారుడి నుంచి తప్పనిసరిగా రసీదు తీసుకోవాలన్నారు. పంట చేతికొచ్చే వరకు ఖాళీ విత్తన ప్యాకెట్లు, రసీదును భద్రంగా ఉంచాలన్నారు. కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

అచ్చంపేటలో..

అచ్చంపేట రూరల్, మే 31: మండలంలోని ఏఈవోలు తమ పరిధిలోని గ్రామాల రైతులతో శుక్రవారం సమావేశమై వ్యవసాయంలో వస్తున్న మార్పులు, తదితర అంశాలపై అవగాహన కల్పించారు. మండలంలోని రంగాపూర్, ఘణపూర్, అంకిరోనిపల్లి, పల్కపల్లి, పుల్జాల, ఐనోల్ గ్రామాల్లో రైతులను కలిసి విత్తనాల కొనుగోలులో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. లూజు విత్తనాలను కొనొద్దని సూచించారు. విత్తనాలు కొనుగోలు చేసిన దుకాణం నుంచి కచ్చితంగా రసీదును తీసుకోవాలని.. పంట పూర్తయ్యే వరకు విత్తన ప్యాకెట్‌తోపాటు బిల్లును భద్రపర్చుకోవాలన్నారు. వ్యవసాయశాఖ ద్వారా గుర్తింపు పొందిన డీలర్ వద్దనే విత్తనాలు, పురుగులమందులు, ఎరువులను కొనాలని, దళారులను ఆశ్రయించవద్దన్నారు.

పొగాకు వాడకాన్ని నిర్మూలించాలి

- అదనపు జిల్లా వైద్యాధికారి వెంకటదాసు
- ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ

ర్యాలీని ప్రారంభిస్తున్న అదనపు డీఎంహెచ్‌వో వెంకటదాసు

నాగర్‌కర్నూల్, మే 31: పొగాకు ఉత్పత్తులు అత్యంత ప్రమాకరమైనమని, ఈ విషయంలో ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని జిల్లా అదనపు వైద్యాధికారి వెంకటదాసు అన్నారు. శుక్రవారం పాత కలెక్టరేట్ ప్రాంగణం నుంచి పట్టణంలో పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా అవగాహన ర్యాలీని వెంకటదాసు ప్రారంభించారు. పట్టణంలోని ప్రధాన వీధుల్లో ర్యాలీ నిర్వహించి పొగాల నిషేధించాలని, ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిఒక్కరూ తమ జీవితంలో పొగాకు వాడొద్దని తెలిపారు. పొగాకు ఉత్పత్తులు వాడడం వల్ల కలిగే దుష్పరిణామాలను వివరించారు. సిగరేట్, బీడీ, హుక్కా, గుట్కా, ఖైనీ, జర్దా ఇలా ఏ రూపంలో పొగాకు వినియోగించినా చాలా ప్రమాదకరమని తెలిపారు. అనంతరం పొగాకు ఉత్పత్తుల ద్వారా వచ్చే అనారోగ్య సమస్యలను వివరిస్తామని, పర్యావరణాన్ని పొగాకు ఉత్పత్తుల వినియోగం నుంచి రక్షించేందుకు ప్రయత్నిస్తానని ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఎన్‌సీడీ ప్రోగ్రాం అధికారి డాక్టర్ కృష్ణమోహన్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నారాయణస్వామి, డీపీవో రేణ య్య, ప్రవల్లిక, ఆఫీస్ సూపరింటెండెంట్ రమేశ్, వైద్యాధికారులు విజయ్‌కుమార్, ఆర్.కేశవులు, కుమార్, ప్రవీణ్, శివకుమార్ పాల్గొన్నారు.

బిజినేపల్లిలో..

బిజినేపల్లి, మే 31: మండలంలోని పాలెంలోని ప్రాథ మిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మాధురి మాట్లాడుతూ బీడీ, పాన్, ఖైనీ అన్నీ మానవ ఆరోగ్యానికి ప్రమాదకరమన్నారు. పొగాకు వాడడంతో పక్షవా తం, ఊపిరి తిత్తుల సమస్యల, గుండె జబ్బులు, ఊపిరి తి త్తులకు క్యాన్సర్ వంటి వ్యాధులు వస్తాయని, అందువల్ల పొగాకు వాడకాన్ని నిర్మూలించాలన్నారు. కార్యక్రమంలో సాయిరాంగౌడ్, పరమేశ్, లీలావతి, సుజాత, సుకుమార్‌రెడ్డి, ఉన్నారు.

పెద్దకొత్తపల్లి మండలంలో..

నాగర్‌కర్నూల్ నమస్తే తెలంగాణ, మే 31: పెద్దకొత్తపల్లి మండలకేంద్రంలోని పీహెచ్‌సీలో శుక్రవారం పొగాకు వ్యతిరేక దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎన్ ఎంలు, ఆశ కార్యకర్తలు దవాఖాన ఆవరణలో చెత్తాచెదారాన్ని తొలగించారు. అనంతరం గ్రామాల్లో ప్రజలు పొగాకును వాడితే కలిగే నష్టాలను సీహెచ్‌వో శ్రీనివాసులు వివరించారు. పొగాకు వల్ల కలిగే నష్టాలను వివరిస్తూ ఏఎన్ఎం, ఆశలతో ప్రతిజ్ఞ చేయించారు. గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి పొగాకు వాడకం వల్ల కలిగే నష్టాలను స్త్రీలు, ప్రజలకు తెలియజేయాలని సూచించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ బాలాజీసింగ్, వివిధ గ్రామాల ఏఎన్ఎంలు ఉన్నారు.

బాధిత కుటుంబానికి ఎంపీ పరామర్శ

కల్వకుర్తి, మే 31 : కల్వకుర్తి మండలం గుండూర్‌కు చెందిన పోతుగంటి ఎల్లమ్మ కుటుంబాన్ని శుక్రవారం నాగర్‌కర్నూల్ ఎంపీ రాములు పరామర్శించారు. ఎల్లమ్మ శుక్రవారం మృతిచెందిన విషయం తెలుసుకున్న ఎంపీ రాములు బాధిత కుటుంబాన్ని ఓదార్చారు. ఎల్లమ్మ భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఎంపీ వెంట గ్రామస్తులు పాల్గొన్నారు.

3 నుంచి సదరం క్యాంపులు

నాగర్‌కర్నూల్, మే 31: జిల్లాలోని దివ్యాంగులు, నూతన, సదరం సర్టిఫికెట్ రెన్యూవల్ పొందేందుకు జూన్-2024నెలకు సంబంధించిన క్యాంపును జూన్ 3వ తేదీ నుంచి నాగర్‌కర్నూల్‌లోని జిల్లా జనరల్ దవాఖానలో నిర్వహిస్తున్నట్లు జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖాధికారి శుక్రవారం ప్రకటనలో తెలిపారు. ఇందుకోసం జూన్ 2వ తేదీన ఉదయం 10:45 గంటల నుంచి మీసేవలో రూ.35లు చెల్లించి స్లాట్‌బుక్ చేసుకోవాలన్నారు. స్లాట్ బుకింగ్ ఆధారంగా సదరం క్యాంపులకు హాజరు కావాలని సూచించారు. శారీరక దివ్యాంగుల సదరం క్యాంపు జూన్ 6, 10, 18, 24 తేదీల్లో ఉదయం 10 గంటలకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వినికిడి లోపం గల దివ్యాంగుల సదరం క్యాంపు జూన్ 10, 24వ తేదీల్లో, కంటి చూపులోపం గల వారికి జూన్ 5, 21 తేదీల్లో, మానసిక దివ్యాంగులకు జూన్ 14, 28వ తేదీల్లో మహబూబ్‌నగర్ జిల్లా దవాఖానలో ఉదయం 10 గంటలకు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. క్యాంపునకు హాజరయ్యే వారు స్లాట్‌బుక్ చేసుకున్న రసీదుతో ఆధార్‌కార్డు జిరాక్స్, ఇదివరకు ప్రభుత్వ లేదా ఇతర దవాఖానలో చూయించుకున్న మెడికల్ రిపోస్టులతో క్యాంపునకు హాజరు కావాలని సూచించారు.

వాటర్ ప్లాంట్ ధ్వంసం

లింగాల, మే 31 : మండలంలోని అప్పాయిపల్లి చెంచుకాలనీలో ఐటీడీఏ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మినరల్ వాటర్ ప్లాంట్ ధ్వంసమైన ఘటన శుక్రవారం చోటు చేసుకున్నది. గ్రామస్తుల కథనం మేరకు చెంచుల కోసం ఐటీడీఏ ఆధ్వర్యంలో రెండేండ్ల కిందట ఏర్పాటు చేశారు. కాగా ప్లాంటును గ్రామానికి చెందిన ఓ వ్యక్తి డోజరుతో ఢీకొట్టి ధ్వంసం చేసినట్లు తెలిపారు. ప్లాంటు ధ్వంసం కావడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని కాలనీవాసులు పేర్కొన్నారు. ప్లాంట్‌ను ధ్వంసం చేసిన వ్యక్తిపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని మిద్దెల సురేందర్, యాదగిరి సలేశ్వరం, నిరంజన్, రాజు కోరారు.

3 నుంచి బడిబాట

సమావేశంలో మాట్లాడుతున్న ఎంఈవో

బిజినేపల్లి, మే 31: జూన్ 3 నుంచి 19వ తేదీ వరకు బడిబాట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంఈవో భాస్కర్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం బిజినేపల్లి ఎంపీడీవో కార్యాలయంలో బడిబాట కార్యక్రమంపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా బడిబాట కార్యక్రమాన్ని ప్రతి గ్రామం ఉదయం 7 నుంచి 11 గంటల వరకు నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో తాసీల్దార్ శ్రీరాములు, ఎంపీడీవో ఖతాలప్ప, ఏపీఎం రజిత, ఎంపీవో రాములునాయక్ పాల్గొన్నారు.

బాధితులకు బాసటగా 'హరేకృష్ణ'

అచ్చంపేట టౌన్, మే 31 : బాధిత కుటుంబాలకు బాసటగా ఉంటామని అచ్చంపేట హరేకృష్ణ సెంటర్ నిర్వాహకుడు మహేశ్వరదాస్ ప్రభు అన్నారు. మండలంలోని ఓబులాపురంలో ఈ నెల 27న జరిగిన రోడ్డు ప్రమాదంలో వెంకటలక్ష్మి తలకు తీవ్ర గాయాలయ్యాయి. కాగా ఆమెను పట్టణంలోని ఓ ప్రైవేట్ దవాఖానకు తరలించగా సర్జరీ చేసేందుకు రూ.6లక్షల వరకు ఖర్చవుతుందని వైద్యులు తెలిపారు. విషయం తెలుసుకున్న హరేకృష్ణ సెంటర్ నిర్వాహకులు, ఆత్మీయులతో కలిసి రూ.30 వేలు బాధిత కుటుంబానికి శుక్రవారం అందజేశారు.

ఆర్థికసాయం అందజేస్తున్న హరేకృష్ణ సభ్యులు

ఉద్యోగ విరమణ సహజం

ఉద్యోగ విరమణ పొందిన ఉద్యోగిని సన్మానిస్తున్న ఎస్పీ

నాగర్‌కర్నూల్, మే 31 : ప్రతి ఉద్యోగికి ఉద్యోగ విరమణ అనేది సహజమని ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ అన్నారు. నాగర్‌కర్నూల్ జిల్లా స్పెషల్ బ్రాంచ్‌లో పనిచేస్తూ శుక్రవారం ఉద్యోగ విరమణ పొందిన ఎస్సై కుర్సీద్‌అలీ, ఏఎస్సై బీసీ ఈశ్వర్‌లను ఎస్పీ పూలమాల, శాలువాలతో సన్మానించారు. 35ఏండ్లుగా సంవత్సరాలుగా మంచి సర్వీస్ లాగానే మిగతా జీవితకాలం కుటుంబ సభ్యులతో సుఖసంతోషాలతో గడపాలని కోరారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ రామేశ్వర్, ఎస్‌బీ సీ.ఐ నర్సింహా, జిల్లా పోలీస్ వెల్ఫేర్ అధ్యక్షుడు ఏఎస్సై గుణవర్ధన్, సిబ్బంది పాల్గొన్నారు.

ఉపాధిహామీ నిర్వీర్యానికి కుట్ర

- వ్యకాసం జిల్లా ఉపాధ్యక్షుడు బాలస్వామి

చారకొండ, మే 31: జాతీయ ఉపాధి హామీ పథకాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్రలు పన్నుతోందని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బాలస్వామి అన్నారు. జూన్ 10న హైదరాబాద్‌లో నిర్వహిస్తున్న ఉపాధిహామీ పథకం పరిరక్షణ కోసం నిర్వహించే రాష్ట్ర సదస్సుకు సంబంధించిన కరపత్రాలను శుక్రవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో వలసలను నిర్మూలించేందుకు తీసుకొచ్చిన ఉపాధిహామీ పథకాన్ని కేంద్రం రద్దు చేయాలని చూస్తుందన్నారు. ఈ పథకం రద్దు చేస్తే ఎంతో మంది నిరుపేదలు ఉపాధి లేకుండా మళ్లీ వలసలు వెళ్లాల్సిన దుస్థితి ఏర్పడుతుందన్నారు. కూలీలకు పని దినాలు 200 రోజులకు పెంచాలని, అదేవిధంగా రోజుకు రూ.600 చెల్లించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర సదస్సుకు మండలంలోని కూలీలు హాజరుకావాలని ఆయన కోరారు. కార్యక్రమంలో నాయకులు వెంకటయ్య, రాములు, అంజయ్య, శ్రీను ఉన్నారు.

ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం సురక్షితం

డయల్ యువర్ డీఎంలో మాట్లాడుతున్న డీఎం సుభాషిణి

కల్వకుర్తి రూరల్, మే 31 : ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం సురక్షితం, క్షేమదాయకమని ప్రయాణికులు ప్రైవేట్ వాహనాలను ఆశ్రయించకుండా ఆర్టీసీ బస్సులోనే ప్రయాణించాలని కల్వకుర్తి డీఎం సుభాషిణి తెలిపారు. శుక్రవారం కల్వకుర్తి డిపోలో మధ్యాహ్నం 12 నుంచి 1 గంటల వరకు డయల్ యువర్ డీఎం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రయాణికులు, వ్యాపారులు, ఉద్యోగుల నుంచి 30కిపైగా సలహాలు, సూచనలు స్వీకరించారు. కల్వకుర్తి డిపో నుంచి ఆ యా రూట్‌లలో బస్సుల సంఖ్యను పెంచాలని, ప్రత్యేకంగా రిక్వెస్ట్ స్టాప్‌లను ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో ఆర్టీసీ అధికారిణి స్వేత, ఉద్యోగ సంక్షేమ సంఘం నాయకుడు సుందర్ పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనులు సద్వినియోగపర్చుకోవాలి

వెల్దండ, మే 31 : జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా అందించే సేవలను గ్రామాల్లోని రైతులు సద్వినియోగపర్చుకునే విధంగా అవగాహన కల్పించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని వెల్దండ ఎంపీడీవో సత్యపాల్‌రెడ్డి అన్నారు. శుక్రవారం వెల్దండ మండల పరిషత్ కార్యాలయంలో గ్రామ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్ల, ఉపాధీ హామీ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రతి గ్రామంలో 5 ఎకరాల్లో పండ్ల తోటలు పెంపకం, ప్రతి గ్రామానికి 5 ఫారంఫాండ్స్ నిర్మాణం, 5200 హరితహారం ఎస్టిమేషన్లు తయారు చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంపీవో సునీత, ఏపీవో ఈశ్వర్‌జీ, ఈసీ దేవేందర్‌గౌడ్ ఉన్నారు.

భవనం వద్ద కంచెను నిర్మించాలి

కూలిన నీటిపారుదల శాఖ ప్రహరీ

కల్వకుర్తి రూరల్, మే 31 : కల్వకుర్తి పట్టణంలోని పాత